

# రచన రచయిత

జి.వి. శారద

★ అంటే ఇంతకీ ఏమంటారు ? శాస్త్రి గారూ ! రచనకీ రచయితకీ సంబంధం అనవసరమనేనా మీ ఉద్దేశ్యం ?' శివం నిలదీశాడు.

'నేను చెప్పేది మీరు నింపాదిగా ఆలోచించండి— ఈ రెండింటికీ సంబంధం అనవసరమని కాదు; ఈ రెండింటికీ సమన్వయం ఉండితీరాలన్న నిబంధన లేదు— అని; అలా వుందనుకంటే ఒక్కొక్కప్పుడు పూర్తిగా మనం పొరబడ్డామని తెల్సుకోవలసుంటుందీ—అని.'

'అయితే టాగూర్ 'గోరా'లో పరేశ్ బాబుట, డికెన్స్ 'డేవిడ్ కాపర్ ఫీల్డ్' లో డేవిడ్‌ట, మామ్ 'ఆఫ్‌హ్యూమన్‌బోండేజ్' లో "ఫిలిప్‌ట, జార్జ్ యెలియాట్ 'మిల్ ఆన్ ది ఫ్లాస్'లో 'మ్యాగ్గి'ట...' ఎంతో ఆసక్తిగా ఈ చర్చని వింటున్న శోభాదేవిలో కొద్దిపాటి విసుగు కన్పించడంతో కవ ఉదాహరణలనాపి—

'వీళ్ళందరి జీవితాలకీ వీళ్ళకీ సంబంధం ఉందంటారా లేదా !'

'చూడ బ్బాయ్.. శివం! నువ్వింకా చిన్నవాడివి. సరిగా విషయాన్నర్థం చేసుకోవడం లేద; ఈనాటి యువ రచయితలో ఉద్దేకమే కాని భావం కనిపించటం లేదు; ఉన్న ముక్క న్నానని 'వగించుకోకు' శాస్త్రిగారు తాను చెప్పబోయేదానికి ఉపోద్ఘాతం ప్రారంభించారు.

ఆయన చర్చించే విషయాల్లో సారమే లేకపోతే ఆ చెప్పే తీరును చూస్తే చిరాకుతో ఎప్పుడో లేచిపోయేవారంతా. అక్కడికి కొందరావలి చేశారు సభలో. సభ ముగియగానే శాస్త్రిగారూ శివం, రాజు, శోభాదేవి ఈ పెద్ద హోటలోద్యానవనంలో ప్రవేశించి సర్వర్ తెచ్చిన మంచినీళ్ళనైనా చూడకుండా మాట్లాడుకుంటున్నారు. వాడు కాస్సేపు నుంచుని ఇబ్బందిగా అటూ ఇటూ చూసి వెళ్ళిపోయాడు.

ఆ విషయం గుర్తు తెచ్చుకున్న శోభాదేవి మంచినీళ్ళు కాసిని గొంతులో పోసుకుంటూ కళ్ళు చిట్లించి—

'శివంగారూ! మీకు తెలుగు చదవడం రాదా' రాజుగార్ని చూస్తూ కళ్ళతో నవ్వుతూ అంది శోభాదేవి, రెండవది రాజుగార్కి వెందిస్తూ.


'బాగా అడిగారు—కాని ఆ విషయం నేను చెప్తాను. తెలుగులో ఉదాహరణలు లేక కాదు; బతికున్నవాళ్ళ విషయాలు స్పృశించడానికి భయపడి' రాజు మధ్యలో తగిలాడు.

ఎవర్నో గుర్తు తెచ్చుకుంటున్నట్లుగా శూన్యంలోకి చూస్తూ శివం—

'బతికున్నవాళ్ళకి భయపడి కాదు రాజాగారూ, పాపం ? ఎందుకలా వాళ్ళని బయటకి లాగడం అని—' నసిగాడు శివం.

'రచయిత జీవితాన్ని తెల్సుకోడంలో కొంత అతన్ని బయటికి లాగడం అనే అ

ఆరోగ్య సౌభాగ్యములకు
మహిళలు ఆధారపడునవి
ఆరోగ్య అనారోగ్య పరిస్థితులలో
**లోధ్ర**
గర్భపోషణకు, సుఖ ప్రసవమునకు
**గర్భరక్షక**
నెవిళ్ళకు, మలబద్ధకమునకు
**మాదీఫల రసాయనం**
ప్రసవానంతరం బలమునకు, క్షీరవృద్ధికి
**సౌభాగ్య శొంఠి**
68 సంవత్సరములకు పైగా
ప్రసిద్ధి నొందిన ఔషధములు.
**కేసరి కుటీరం ప్రైవేట్ లిమిటెడ్**
మదరాసు—14.
ఏజెంట్లు :
సీతారామ జనరల్ స్టోర్సు (ఏజన్సీస్)
విజయవాడ.



**లివెన్సా**
వాడండి
DZ 1613 ATG

# రచన రచయిత

ప్రాయం మీకుందనే మాటేగా!! అయితే అది తెల్సుకోవాలన్న తాపత్రయం ఎందుకు చెప్పండి ?' రాజు తీవ్రంగా రంగంలో కురికాడు.

'రచయిత జీవితాన్ని తెల్సుకోడంలో చాలా ఉపయోగం వుంది—అతని ఔన్నత్యం, బలహీనతలూ అన్నీ తెలుస్తాయి. ఆ జీవితంలో. దానినిబట్టి అతని రచనలకి విలువ పెరుగుతుంది. అతని ఔన్నత్యం, సంస్కారం ఇంత బలమైనవి గనుకనే ఇంత మంచి ఉత్తమ రచన చేయగలిగాడనీ, లేదా అతనిలో ఇన్ని బలహీనతలున్నా ఇంత చక్కటి భావబలం, ఉన్నతాశయం, భాషాపటిమ ఉన్నాయని తెలుస్తుంది. దీనినిబట్టే పాఠకుడికి ఆ రచనమీద అభిమానం, విశ్వాసం ఏర్పడుతాయి' శివం అనర్గళంగా వాదాన్ని సమర్థించుకున్నాడు.

'అక్కడే మీరు మళ్ళీ పొరబడుతున్నారు' కుర్చీలో కాస్త ముందుకిజరిగి టేబిల్ మీదికి బాగా వంగి మోచేతుల మీద ఆనుకుంటూ చేతులతో సంజ్ఞలు చేస్తూ రాజు అందుకున్నాడు మళ్ళీ. 'అసలు రచయిత జీవితం అతని రచన చదివే పాఠకుడి మీద ఎందుకు ప్రభావం చూపాలి ? రచనని రచనగా చదివి అందులో బాగోగుల్ని—యుక్తాయుక్తంగా విమర్శ చేయగలిగే అవకాశం ఎందుకు పోగొట్టాలి ? రచయిత గొప్పవాడైతే 'ఓహో ! ఇతని ఊహ లున్నతమైనవి గనక, నడవడి క్రమమైంది కనకా ఈ రచన చెయ్యడంలో ఇతనికేం కష్టం లేదని, చాలా సామాన్యంగా అతని కొచ్చే ఊహల కూడలే ఇవని అనీ; అతడు నిత్యజీవితంలో అంత ఉన్నతుడు కాకపోతే అతను సృష్టించిన ఉన్నత పాత్ర కేవలం అతని ఊహగానూ మధ్యమ పాత్రలో ఒకవానికి అతని ప్రతిస్వరూపంగానూ అనుకుని తీరాలా !? అదెంతవరకూ సమంజసంగా వుంటుంది! ఔన్నత్యం రచనలో వున్నంతమాత్రాన వ్యక్తిగా ఆ రచయితలో వుండనవసరంలేదనీ మామూలు విషయాల్లో వాళ్ళు అతి సామాన్యంగా ప్రవర్తిస్తారనీ 'జాన్సన్' 'హేజ్‌లిట్'ల లాంటి వాళ్ళు చెప్పనే చెప్పారుగా.'

'మరి అలాంటి సామాన్య విషయాలు చూపించి 'ఓ పాఠక మహాశయా! ఈ రచనని అంచనా వేసేప్పుడు నా జీవితపు విలువల్ని అవకాశాల్నీ దృష్టిలో పెట్టుకు మరీ చెయ్యి సుమా' అన్నట్టు అతని జీవితం పాఠకుల కెందుకండీ !'

'ఆఁ...ఆఁ...ఆగండాగండి ! రచయిత జీవితం గురించి మనకి సంబంధం లేదు. ఒప్పుకుంటున్నాను. సరే — క్షమించండి; కాస్సేపటికోసమే—మరైతే ఈ రాజకీయ వేత్తలైన గాంధీ, నెహ్రూ, లింకన్, కెనడీ, నెపోలియన్, ఎలిజబెత్‌రాణీ మొదలుగా యతూ మన ఊరి మునిసిపల్ ఛైర్మన్, కలక్టర్లతో సహా అందరి చరిత్ర లెందుకు తెలుసుకుంటున్నాం! వాళ్ళు చేస్తున్న సేవ —కార్యనిర్వహణా వాటి పరిణామం, ప్రతిఫలం ఇవి చాలవూ మన దృష్టికి!' దెబ్బ తీశానన్న గర్వంతో కళ్ళు మెరుస్తూండగా బల్లగుద్ది ఏమిటన్నట్టు అడిగాడు శివం.

పట్టుదల మొహంలో కొట్టొచ్చినట్టు కన్పిస్తూండగా శోభాదేవి కలగజేసుకుని 'మీరు చెప్పిన మొదటి కోవకి చెందిన వ్యక్తులందరి గురించీ నిజంగా చరిత్రలే నండీ మనం తెల్సుకుంట ? రచయితల గురించి పాఠకుల కనవసరం అంటున్న రాజుగారు బహుశః మీరిందాకా చెప్పిన ఉదాహరణలు చూశారా. టాగూరు, డికెన్స్, ఎలియట్ అన్నారు; వాళ్ళ గురించైతే వుంటుంది వాళ్ళు సూటిగా ఇది మా ఆత్మకథ అని చెప్పలేరు కదా ! అంటే అది నిజజీవితాన్నించి కొన్ని చేర్పులూ కూర్పులూ అందంగా చేసి వ్రాసిన నవలలు. అందులో ఒక పాత్రని రచయితగా అభివర్ణించడంగానీ ఆ సంఘటనలన్నింటినీ అతని అనుభవాలుగా గ్రహించడం గనీ పొరపాటనీ ఆ రకమైన నిర్ణయం పక్షపాతంతో కూడిందని అభిప్రాయపడుతున్నారు. అవునా రాజుగారూ?' శోభాదేవి కళ్ళలోకి ప్రశ్నించింది 'ఎంతవరకూ మీ భావానికీ భాష్యం చెప్పగలిగానూ' అన్నట్టు.

రాజులో ఆనందం స్పష్టంగా కన్పిస్తోంది.

'అనవసరందే—ఏ మాత్రం అది తన ఆత్మకథగా ఒప్పుకుందామనే అభిప్రాయమున్న రచయిత అయినా దాన్ని నవలగా ఎందుకు వ్రాస్తాడు? అలా వ్రాయడంలో కొంత సత్యదూరమూ వుండే అవకాశం

వుంది. కొరతే అది తన ఆత్మకథ అని పాఠకుడికి తెలియడంలో అయిష్టమూ వుంది. ఇది తెలిసీ ఎందుకు మనం నవలల, కథల నిజానికి కావ్యాల విషయంలో కూడా లోతుగా పోవాలి? మనకి ఒక సందేశాన్నీ—పరోక్షానుభవాన్నీ, భావ బలాన్నీ; కాలక్షేపాన్నీ ఇచ్చిన రచయిత్రికి అతని

# రచన రచయిత

అభిప్రాయాలకి వ్యతిరేకంగా ఎందుకు పోవాలి?'

శాస్త్రిగారు మధ్యలో కలుగజేసుకోక తప్పదనుకున్నట్లున్నారు.

'చూడమ్మాయ్! కవి వేరు; కావ్యం వేరు కాదనేరా మన శివం వాదం! అది ఎంతో సహజం—వాస్తవమూను. కాకపోతే అది రచయిత ఆత్మకథగా భావించకూడదు సరి కదా కావ్యంలో ఒక పాత్రని కవిగా నిర్ణయించడం కూడా సరియైన న్యాయంగా తోచదు.

'ఏమంటే రాముడూ రావణుడూ కూడ వాల్మీకి సృష్టే కదా! వాల్మీకి ఎవరంటారు? 'రాముడా రావణుడా?' ఈ రెండూ రెండు విభిన్నమైన, విలక్షణమైన పాత్రలే! ఈ రెండు పాత్రల్నీ కూడా ఇంత సమర్థతతో పోషించిన వాల్మీకి ఒకే ఒక పాత్రకి ప్రతిరూపం ఎలా అవుతాడు? మానసికంగా అన్ని భావాల్నీ ఆయా వ్యక్తిత్వాలకి ప్రతిబింబంగా ఊహించగలుగుతూ అర్థం చేసుకోగలుగుతూ అన్ని పాత్రల్నీ సముయోచితంగా పాత్రౌచిత్యంతో పోషించిన రచయిత ఒకే పాత్రకి ప్రతిబింబం అంటే కొంత దౌర్జన్యం కూడా వుంది. ఉన్న మాటన్నానని ఏమనుకోకు శివం!'

మళ్ళీ పొడుంకాయ మీద (జేబుపైన) చెయ్యేసి తడువుకున్నారు అలవాటుగా శాస్త్రిగారు.

వాల్మీకి పూర్వాపరాల చరిత్ర మనకు తెల్సిన దాన్నిబట్టి అసలు రామాయణంలో అతని...'

శోభాదేవిని చెప్పనియ్యకుండా మధ్యలోనే ఆవేశంగా అందుకున్నాడు.

'ఆ గొడవ వదిలెయ్యండి. వాల్మీకిలో ఈ రెండు ప్రవృత్తులు ప్రచ్ఛన్నంగా ఉండబట్టే రామాయణం నేడు పవిత్ర గ్రంథంగా పూజింపబడుతూంది. అది అతనిలో వుందా లేదా అనేది ఆ పూర్వాపరాల చరిత్రబట్టేగదా తెలిసేది - తెలిసిందీనూ!'

ఎర్రబడ్డ శివం మొహంలో అస్తమయ సూర్య కిరణాలు ప్రతిఫలించి కెంపుల్లో కుంకుమ ప్రతిబింబించిన ట్లనిపించిన భావానికి నవ్వొస్తుంటూ వాతావరణాన్ని తేలిక పరుస్తూ—

'రాజాగారూ! మీరు పరధ్యానం చిత్రగిస్తున్నారు' శోభాదేవి రాజాగార్ని చూస్తూ నవ్వుతూ అడిగింది.

'చర్చా ధ్యానమే కాని పరధ్యానం కాదు, శోభాదేవిగారూ! అనుభవం కథలో పెడితే రాణించవచ్చు కాని అది వ్రాయకూడదని లేదుకదా! వ్రాశారు. చదువుతున్నాం,




ఫోన్ 73831
రాంగోపాల్ వీధి.......విజయవాడ।

మావద్ద నాణ్యమైన పాతబియ్యం
సరసమైన (హోల్ సేల్)
ధరలకు లభించును

మహిళలు తమ అమూల్యమైన కాలము వృధాపర్చి బియ్యం బాగు చేసుకొను శ్రమ లేకుండా వడ్లు, నూకలు, మట్టి బెడ్డలు లేకుండా బాగు చేయించిన బియ్యం (అతి స్వల్ప చార్జీలతో) ఇంటివద్ద డెలివరీ ఇచ్చు సౌకర్యముతో సప్లయి చేయబడును.

కడుపు సరిగ్గా లేదా?

వాయువు?
కడుపులో ఆమ్లము?
గుండెల్లో మంట?
అజీర్ణము?






2 రెన్నీ నమలండి.
సత్వరం కడుపులో
హాయిగా వుంటుంది

mcm/ni/4d tel

అయిపోయింది. అందులో ఏ అక్షరం అనుభవం ఏది కాదు అనే విమర్శ మాత్రమే హాస్యాస్పదంగా తోస్తున్నది వాల్మీకి జనన వృత్తాంతం ఏమిటి? అదెంతవరకు రామాయణంలో రిఫ్లెక్ట్ అయిందీ ఇది అవసరమా రామాయణం చదివే వ్యక్తికి? కాదు. అదెంతవరకూ ప్రయోజనార్థకంగా వ్రాశాడు? ఎంతవరకూ...'

'రాజగారూ ఆగండి...' శివం మళ్ళీ అందుకున్నాడు.

'ఉదాహరణకి మీరు చలం పుస్తకాలు చదువుతున్నారు. కృష్ణశాస్త్రి గేయాలు వింటున్నారు. మీకు వాళ్ళ జీవితాలగురించి తెల్సుకోవాలనే కుతూహలం కలుగుతుందా కలగదా! మనలో మన మాట చెప్పండి.'

శోభాదేవి చప్పట్లు చరుస్తూ గట్టిగా 'చూశారా, చూశారా బాబాయ్‌గారూ! శివంగారి దృష్టి ఆంధ్రదేశంపై ప్రసరిస్తోంది. అందులోనూ జీవించి ఉన్నవారి మీదికి.' ఇంతలో అటుగా పోయే సర్వర్ని పిలిచి — 'నాలుగు స్వీట్స్—' ఏం చెప్పమంటారన్నట్టు అందరికేసి చూసిరేది.

'వద్దు వద్దు — ఇప్పుడేమీ అలాంటివి' రాజు.

'ఇప్పుడెందుకూ!' వాదంలో నెగ్గబోతోంటే పానకంలో పుడకలాగా అనుకున్నాడు శివం.

'నాకేం పడవమ్మా ఏందు కవన్నీ'' శాస్త్రిగారు.

'అబ్బే...నోరు తీపి చెయ్యాలి శివంగారి ధైర్యానికి' అంటు పోనీ, 'పోయి నాలుగు కోకో కోలాలు తీసుకు రా' అని వాడిని పంపించేసి 'ఊఁ..ఇంతకీ ఏమిటి మీరన్నది శివంగారూ! వాళ్ళ గురించి తెల్సుకోవాలనీ కుతూహలం ఉంటుందా ఉండదా అనికదూ! అబ్బో...మీరన్నారే చలం గురించీ కృష్ణశాస్త్రి గురించీ నామటుకు నాకు వీళ్ళిద్దరి గురించీ తెల్సుకోవాలనే పిచ్చి కుతూహలం! ఏదో ఒక ముఖ్యమైన పని మిగిలిపోయినట్లు అస్తమానూ అదే ధ్యాసను! ఎవరికుండదు! మీకు లేదా రాజుగారూ!'

'ఉంటుంది—అది సహజం!'


'అదీ దారిలో కొచ్చారు' శివంలో తృప్తి. 'అందుకే ఈ రచయితల జీవిత విశేషాలు సేకరించడం.'

'ఈమధ్యన మీలాంటి అభిమానుల సందేహాలు తీర్చడానికే చలంగారితో సంచికా కార్యక్రమం ఒకటి ఏర్పాటు చేశారు. అదెంత ఉపయుక్తంగా తృప్తిగా వుంది పాఠకులకి' శివంలో ఉత్సాహం పుంజుకుంది.

'అవునండీ! అది మాత్రం నిజం. అదెంతో తృప్తినీ హాయినీ కలుగజేసింది. ఏన్నాళ్ళుగానో వున్న ఆరాటానికి ఉపశమనంలా వచ్చిందీ ప్రసారం. దీనికి నేనెంతో కృతజ్ఞురాల్ని రజనిగార్కి, మిగతా వక్తలకు కూడా.' భక్తిగా చెయ్యెత్తి నమస్కరించింది శోభాదేవి.

రాజు మళ్ళీ ప్రసంగంలోకొస్తూ—

'అది సరే! రచయిత జీవితాల మీద కుతూహలం వున్న వ్యక్తుల చరిత్రల్ని తెలుసుకుంటాం. అంతవరకూ బాగానే వుంది—కాని ఆ వ్యక్తుల్లో ఉన్న లోపాల్ని ఎత్తి చూపడం—వారి వ్యక్తిత్వాన్నే చిన్న

# రచన రచయిత

ఖరీదవడం; ఇది మాత్రం అన్యాయం, అనాగరికం.'

'అలా ఎందుకు జరుగుతుంది ? అది అసలు మన పోలసీకే వ్యతిరేకం' శివం తన వాదనకి మరో బోటు పెట్టాడు.

'అయితే ఇవాళ్టి మీటింగ్‌లో 'తరంగిణి' గారి లేఖల్ని సేకరిద్దామని మీరనుకుంటున్న ప్రయత్నం అవశ్యం ప్రారంభించాలనే నిర్ణయానికి రావడంలో అంతరార్థమేమిటి—వివరంగా చెప్పండి.'

శాస్త్రిగారు తల పంకిస్తూ అడిగారు.

'ఏముంది—' శాంతంగా అన్నాడు శివం. 'ఏ వ్యక్తికైనాసరే ప్రచురణకి కాదు అనుకున్నప్పుడు అసలు స్వరూపం స్పష్టంగా బయటపడటం సహజం కదా! అవి సేకరించినప్పుడు అతని అసలు వ్యక్తిత్వం ఔన్నత్యం తెలియగలవని — ఇదందరికీ తెలుసు. ఇందులో అంతరార్థ మేముంటుంది ?' అడిగింది శాస్త్రిగారైనా రాజుతో అన్నాడు శివం.

మాట్లాడుతూ ఎవరైనా తన వైపు చూస్తే జవాబు తనే చెప్పాలనుకుంటాడులా వుంది రాజా.

'అయితే ఇందాక మీరన్న ప్రకారమే 'బతికున్నవాళ్ళని బయటికి లాగడం' అంటూ మీరే అన్నారే—ఆ దృష్టితోనే ఈ 'తరంగిణి'గారు స్వర్గస్థులైన సందర్భంగా ఏర్పాటైన ఈ మీటింగ్‌లోనే ఆయన్ని బయటికి లాగాలనా! ...అహా... మరి మీ మాటల్లో మాకలానే అనుకోవలసొస్తోంది లెండి; కాదు శాస్త్రిగారూ ?'

'అన్నమాటే! అనుమాన మెందుకు ? మీకు! బాలగంగాధరతిలక్ విషయంలో మీకా సంగతి తెలీలేదా!' శోభాదేవి.

శివం మాట్లాడకుండా అప్పుడే తెచ్చిన కూల్‌డ్రింక్స్ అందించి తను వెంటనే ఇప్పుడేం మాట్లాడనన్నదానికి సూచనగా నోటికి పని చెప్పాడు.

సీసా చేతిలో అలానే పట్టుకుని—

'ఇదేమిటి ? మరో కొత్త సమస్య లేవదీశారు? ఏమైంది అసలు తిలక్ విషయంలో ?'

'ఏముంది ? వరవరరావుగారి విషయంలో తిలక్ ప్రవర్తించిన తీరు అతి ఉదాత్తంగా వుందని అది అతని ఔన్నత్యాన్ని చాటుతుందనీ అందరూ అనుకుంటున్నారు. సామాన్య పాఠకుల దృష్టిలో ఎంతసేపూ తిలక్‌గారి ఔన్నత్యమే కాని, అది యథాతథంగా ప్రచురితమౌతున్నదని తనకేమైనా దీనివల్ల నష్టం కలుగుతుందా అని ఆలోచించకుండా కేవలం తిలక్‌గారి ఔన్నత్యానికే దోహదంకాగల ఆ ఉత్తరాల్ని ప్రచురింపజేసిన వరవరరావుగారి తిలక్‌మీది భక్తి, ఆయన ఔన్నత్యం అర్థం కాదే! విషయాన్ని స్పష్టంగా పక్షపాతం లేకుండా చూడలేని పాఠకుల ఔన్నత్యాన్ని ఏమనుకోవాలి! ఇది ఇలా వున్నంతకాలం ఆ 'యథార్థం' 'ఉన్నదున్నట్లు' అంటూ ఏదో అంటున్నారే శివంగారు; అది పైకి రావడం అనవసరం—ఏమో ! నా కలానే అనిపిస్తోంది.' శోభాదేవి ఆగింది.

'నిజంగా అంత వాస్తవం కావలసొస్తే ఉత్తరాల్లోకంటె ఎక్కువే తెలుస్తుంది తణుకు వెళ్ళి ఆయన్నెరిగిన ఎంతోమందున్నారు వాళ్ళని కల్సుకుని, ఏ సీతాపతిరావుగార్నో, అన్నపూర్ణగార్నో అడిగి అదే ఏ ఇంటర్వ్యూలాంటిదో ఏర్పాటుచేసి తెల్సుకోవచ్చునే? కాని అది ఎంతవరకు రచనల్లోని, అదే లేఖల్లో లభిస్తుంది ? ముఖ్యంగా పాఠకుడికి ఉపకరిస్తుంది ?'

'పరిస్థితుల ప్రభావాన్నిబట్టీ మనసులోని అభిమానాన్ని పురస్కరించుకొని ఒకే వ్యక్తి ఒక్కొక్కప్పుడు ఒక్కొక్కళ్ళతో ఒక్కొక్కలా ప్రవర్తిస్తూంటాడు.

'తన రచనలకి సంబంధించినంతవరకూ

## భారతీయ చిత్రకారులు

రచన, చిత్రాలు: కాలిపు సోమరాజు

### సబావాలా



వీరి పూర్తి పేరు జహంగీర్ సబావాలా. కళాకారుని వ్యక్తిత్వాన్ని నిలబెట్టేవి కుంచె, రంగులు, కాన్వాసు కావు; శైలి మాత్రమే. గట్టి పట్టుదల, తీవ్రమైన కృషి, వీటిని మించిన సాధన — వల్ల వీరి కళా వ్యక్తిత్వం వికసించింది.

లండన్, ప్యారిస్ నగరాలలో వీరు కళాశిక్షణ పొందేరు. 1951 లో బొంబాయిలో తన చిత్రాల్ని ప్రదర్శించేరు. కాని 1966 లో ప్రదర్శించబడిన వీరి చిత్రాలు నూతన ప్రక్రియతో ప్రశంసకుల్ని చకితుల్ని చేసేయి. వీరి ఈ చిత్రాలలో ఆధ్యాత్మిక తత్వం ప్రధానంగా దృష్టి గోచరమవుతుంది.

తమ అభిప్రాయం రచయిత చెప్తే లేదా ఎవరైనా విమర్శించిన దానిని రచయిత సమర్థించుకునే విధానం వెలిబుచ్చితే అదీ ఇంకా ఉపయోగం.

'సరిగ్గా చలంగారితో రేడియోగోష్ఠిలో ఇదేగా తేల్చుకున్నది.' అది నిజంగా పాఠకుల కుతూహలానికి సరిగ్గా సరిపోయింది.'

'శోభాదేవిగారూ!' రాజు ఆపాడామెను. 'ఈ నిర్ణయానికి మీరు రాకముందు మీలో వున్న ఊహలేవో నాకు తెలుసు. కాని వాటికి ఆలంబన చలం సాహిత్యం, చలం నుంచి వేరుకాదన్న నిజం–దాంతో కలిగిన తృప్తి. మునిమాణిక్యంగారి కాంతం కథలు కూడా ఆయన జీవితాన్నించి వేరుకావు. ఇలా తమ జీవితాన్నించి విడివడని అనుబంధంగల రచనలెంతో అలౌకికానందాన్నిస్తుంటాయి పాఠకులకి. వీటి రచయితలు ఒప్పుకున్నంతవేరకు వాటిని రచయితల కన్వయించుకోవచ్చు; కాని ఎక్కడో ఏదో కథలో లేకపోతే ఒక నవలలో తమ ఛాయలు పడే ఒక పాత్ర వున్నంతమాత్రాన అది రచయిత స్వరూపస్వభావాల కద్దం అనడం మాత్రం భావ్యంగా లేదు. ఒక రచయిత ఒకే కోణంలో ఆలోచిస్తూ రచనలు చేస్తూ వుండాలనేముంది? నవరసా లొలికిస్తూ ప్రపంచంలోని ప్రతి వస్తువునీ కథావస్తువుగా స్వీకరిస్తూ అన్నీ సమర్థవంతంగా పోషించేవారి వ్యక్తిత్వాన్ని గ్రహించమనండి చూద్దాం? ఎవరివల్లయినా అవుతుందేమో! ఉదాహరణకి మనలోవున్న విశ్వనాథగారి అంతర్యం ఆయనరచనల్లో మీరంచనా వేయగలిగిందేమిటి!?—'

'రాజాగారూ, ఆ విషయం తర్వాత!' శివం అడ్డుకున్నాడు 'ముందు శోభాదేవి గార్ని చెప్పనియ్యండి. రచనలకి సంబంధించినవికాక మరేం ప్రచురించామంటారు ఎవరి విషయంలో అయితే మాత్రం?' విడదీశాడామెను రెండవ సగం ప్రశ్నతో.

'ఆ ప్రశ్నకి జవాబు చెప్పేముందు నా మాట పూర్తికానివ్వాలి. లేకుంటే ఇంటికెళ్తూనే నాలుగు తెల్ల కాగితాలు, మీ పేరిట నలుపు చేసి...'

'ఏం! బెదిరిస్తున్నారా!'


'మీరుండండి శివంగారూ! క్షణం! ఆయన్ని పూర్తి చెయ్యనియ్యండి! ఆయన తొందరకనలు కారణం వేరే వుంది. నేను చెప్పనో క్రికెటితో నవ్వాలా చూసే శోభాదేవిని రాజు చురుగ్గా చూశాడు వద్దనే సందేశంతోపాటు.

ఎందుకో శివం ఊరుకున్నాడు.

''ఆరుద్ర' గార్ని అంచనా వెయ్యాలని చూస్తాను. మొన్నటి అకాడమీ అవార్డుల సందర్భంలో నాయని కృష్ణకుమారి అన్నట్లు ఆయన సినిమా సంగీతంనుంచి 'సమగ్రాంధ్ర సాహిత్యం'లాంటి ఉత్కృష్ట రచనలు చేసినవారు. ఆయనను వీటిలోంచి వెలికి తీయగలరా! ఎంతమందో రచయిత్రులు ఈ మధ్యన పత్రికల్లో ప్రముఖ స్థానాన్ని వెలయించుకున్నారు. వారిలో కొందరి రచనలు ఒకదానికొకటి పోలికల్లేనివి కావు!! ఇంతకీ రచనని చదవనల్చుకున్న పాఠకుడికి రచయిత గురించి మీరెంత చెప్పినా అది అసంపూర్తిగానే మిగిలిపోతుంది. అది మాత్రం నిజం.'

'కావచ్చు ... రచయిత గురించి మేం చెప్పింది తక్కువ అంటే అదీ బాగానే వుంది. రచయితకి లేఖ వ్రాసే అలవాటే లేకపోతే అతనినుంచి

(62వ పేజీ చూడండి)



# రచన రచయిత

( 55వ పేజీ తరువాయి )

కంటె ఆ రచన వాస్తవిక విలువల్ని తెల్సుకోవాలంటే 'తరంగిణి' గారిలా కూడా కాకుండా అనేక కలంపేర్లతో వ్యవహరింప బడితే దేనికి దానికే నిజమైన విమర్శలూ— ప్రశంశలూ వచ్చే అవకాశం వుంది. ఇలా అయితే అజ్ఞాతంగా వుండిపోయిన రచయిత జీవితవిశేషాలు పాఠకులకు కుతూహలాన్నంతగా పెంచవు.'

'వేరువేరు పేర్లతో వ్రాయడం ఇష్టం లేనివారైతే?'

రాజా సందేహం వెలిబుచ్చాడు.

'అలా ఏందుకు? పేరుకోసం వ్రాసే వాడైతే— అనరాదూ! పేరుకోసం వ్రాసే రచయిత గొప్పవాడూ పాఠకుల ప్రేమ పాత్రుడూ కాలేడు.'

'పొరబాటు! తాము వేరే పేరు వ్రాయనన్నంతమాత్రాన అతడు పేరుకోసం ప్రాకులాడుతున్నట్లు నిర్ణయంచేయడం మంచిది కాదు. మీరు చాలామందిని చిన్నబరుస్తున్నారు' శివం.

'క్షమించండి శివంగారూ! మీకేమిటో

## మూగవీణ

ఎదలోని మూగవీణ
మధురముగ పాడె నేడు
మదిలోని తలుపు తెర్చె
మధువులను చిలికె నేడు.

పూపొదల పొంచియున్న
ప్రియురాలి చేరె భ్రమరం
నా ఎదను దోచిన స్వామి
నను ఎపుడు చేరునో ఏమో?

వెన్నెలలు వెల్లివిరిసి
విరహాగ్ని రగులజేసె
మల్లియలు మేని సోక
అణువణువు పరవశించె॥

తెమ్మెరలు వీవసాగ
తుమ్మెదలు బాస జేసె
నాస్వామి రాక కొరకు
మనసేమో పాటపాడె॥

— తెన్నేల ఎలీషా

కోపం ముక్కు మీదున్నట్టుంది. చర్య చర్చే— కోపానికిందులో తావులేదు' బాధ పడ్డట్టుగా కన్పించినా తేరుకుని అంది శోభాదేవి.

'వ్యక్తిగత విషయాల ప్రభావం రచనల మీదుంటుంది. పూర్తిగా ప్రతిబింబించినా అభ్యంతరం ఏంలేదు అని ఇందాక ఒప్పుకున్నారు కదా! ప్రతివాళ్ళ అనుభవాల్నించీ మనం నేర్చుకోదగిన పాఠం ఒకటి వుంటూనే వుంటుంది. అవునంటారా' శాస్త్రిగారు అందరి ముఖాల్లోకీ ఓసారి పరికించి మళ్ళీ అన్నారు.

'యికపోతే ఏటాచ్చీ ఫలాని బలహీనత ఫలాని రచయితకుంది — అతని రచనల్లో వున్న ఔన్నత్యం అతనిలోలేదు అనడమే తప్పంటారు.

'అందరూ ఒప్పుకున్నట్లేనా?' నవ్వుతూ ప్రశ్నించారు శాస్త్రిగారు ఇంకా ఏదో చెప్పబోతూ!

'నిస్సంశయంగా ఒప్పుకొంటున్నాం' రాజా విప్పటిలా మాట కడ్డొచ్చాడు 'అందరూ అంగీకరించి తీరాలికూడా ఇది. ఏమంటే నెహ్రూగారు పుస్తకాలు వ్రాస్తే ఆయన రాజకీయవేత్త గనక అందులో రాజకీయాలుండకూడదా! శివానందమహర్షి, వివేకానందుడూ, అరవిందుడూ మొదలైనవాళ్ళు వేదాంతం జీర్ణించుకున్న మహాపురుషులైతే ఇంక వారి పుస్తకాల్లో వేదాంతం కనబడ కూడదా! ఈ ఉదాహరణల్తో వ్యక్తిజీవితం రచనల్లో ప్రతిబింబించవచ్చు అనేది స్పష్టమే. అయినా వారి జీవితాల్లో లోపాలు వెదకవెందుకని?' శోభాదేవితో.

'ఏమంటారు శోభాదేవీ!'

'ఏమండానికేముందీ—మీరనేది నిజమే; లేకపోతే ఇకనమిక్స్ ప్రొఫెసర్ సైన్సు పుస్తకం వ్రాయాలని తేలుతుంది —అది చదవగలమా!

'మరోమాట — ఇకనమిక్స్ అంటే గుర్తొచ్చింది. అతను వ్రాసిన పుస్తకంలో విషయాన్ని గ్రహించక అతను చదువుకునేప్పుడు క్లాసులో ఫస్టు రాలేదేం? ఇంకతనేం వ్రాస్తాడూ! అంటే వుండేంత హాస్యాస్పదంగానే వుంటుంది రచయిత

మనం తెల్సుకోగలిగింది అతి కొద్దిగానే వుంటుంది. అది సరే...' శివంది చీమ పట్టుబదల. మళ్ళీ అదే ప్రశ్నవేశాడు శోభాదేవిని 'మేం ప్రచురిస్తున్న లేఖల్లో మీరు గమనిస్తున్న లోపాలేమిటి?' అంటూ.

శోభాదేవి అంత తేలిగ్గా తొణకదు.

'ఏముంది! ఒక రచయిత యిల్లు గడవక కక్కుర్తిపడి డబ్బు కావాలనో, మరి కాస్త యిమ్మనో, సన్మానం చేయించమనో అడిగినది, అతని బలహీనతగా ప్రకటించడం బావుండదు. అది ఆశయ బలంలేక కాదు: నేటి సమాజంలో నిజమైన రచయితకి సరైన ప్రోత్సాహం— ప్రతిఫలం లభించక.'

'అంటే మీరనేదేమిటి! వాళ్ళలో ఆ లోపాలున్నా ఫరవాలేదు కాని వాటిని నలుగురూ తెల్సుకంటే తప్పా?'

'అబ్బెబ్బె...తప్పా !!! అని నేనన్నానా!!?' వ్యంగం కంఠం నిండా ధ్వనించింది 'ఇప్పుడు నన్నుచూడండి నేను కానిపోయాక— క్షమించండి అది అలవాటు కదాని అలా అనాల్సొచ్చింది—ఒకవేళ నా లెటర్స్ ప్రచురిస్తామోనని ముందునుంచే ఎంతో ఇదిగా అంటే నా నిజమైన అభిప్రాయాలకీ, భావాలకీ పూర్తిగా ఆమడదూరంలో వుండేవన్ని వ్రాస్తూంటాను అందరికీ. వాటి ఆధారంగా మీరు నన్నుగురించి తెల్సుకోగలిగిందెంత?'

'అందరూ మీలా వుంటారనేమిటి గేరంటీ?' రాజా.

'పోనీ నాలా కాకపోతే పూర్తి వ్యతిరేకంగా ప్రస్తుతం ఇది తెల్సిపోయింది కనక చింతో ఉన్నతంగా వ్రాసే అవకాశమువుంది. వ్రాతలో పట్టుబడని లోపాలు మరేం రచయితలో లేవంటారా!'

శివం కోపంగా బుసకొట్టినట్లు చీట్టూర్చాడు.

వాతావరణం గంభీరంగా తయారైంది. పదినిముషాలసేపు కరగని నిశ్శబ్దత.

ఖాళీసీసాలు తీసుకుని సర్వర్ వెళ్ళిపోయాడు బిల్ అక్కడ పెడుతూ.

మళ్ళీ శోభాదేవే ప్రారంభించింది నిశ్శబ్దాన్ని భేదిస్తూ.

'అయినా నామటుకు నాకు తెలుస్తున్నదేమిటంటే అలా పాఠకులలో ఒక పేరుగల రచయితమీద ఏర్పడ్డ అభిప్రాయంతో మిగిలిన అతని రచనల్ని చదవనియ్యడం

జీవితంతో రచనల్ని పోలుస్తాంటే.'


శాస్త్రిగారు సర్వర్ తెచ్చిన డబ్బులు పర్సులో పెట్టుకుంటూ 'మరోమాట— శివంగారన్నట్లు 'రచయిత అసలు స్వరూపం' అంటూ ఏదో అన్నారే అది అనవసరమే తెల్సుకోడం, కాబెట్ గురించి తెల్సుకున్నాం. ఏం చేస్తున్నాం? మనమూ చెప్పటమే నేర్చుకొని చెయ్యటం మానేస్తున్నాము! రాముడు, గాంధీలని చూస్తున్నాం. వాళ్ళు చేసి చూపారు కదాని ప్రతిదీ ఆచరించి చూపిస్తున్నామా! పాత్ర స్వభావాల్నిబట్టి మలచిన సంభాషణల్లో వెలిబుచ్చిన అభిప్రాయాల్ని రచయితవిగా స్వీకరించటం— సరికాదు. ఏమంటే అదే రచయిత మరెన్నో ఉన్నతమైనవీ అధమమైనవీ కూడా పాత్రల్ని సృష్టిస్తాడు. ఉదాహరణకు ఒక పాత్ర 'అన్నీ తెలుసు'నంటే మరో పాత్ర 'నాకేం తెలీదం'టుంది. అందులో ఏది రచయితదిగా స్వీకరిస్తాం? తెలుసన్నదా—తెలీదన్నదా!—నవ్వకండి. ఇది చిన్న విషయం కనక మీరు నవ్వుతున్నారు. పెద్ద పెద్ద విషయాలూ అంతే. ఆలోచిస్తే.' ఆఖరిమాటలంటూ లేస్తున్న శాస్త్రిగారితోపాటు అందరూ లేచారు.

'అదేమిటి అలా వెళ్ళిపోతున్నారు ఇంతకీ ఏం తేల్చారు' అన్న శివంతో శాస్త్రిగారు ఎప్పటి చిరునవ్వుని చిలకరిస్తూ.

'ఏముంది—ఎవరి అభిప్రాయం వాళ్ళది. 'లోకోభిన్నరుచిః' అన్నారు. మనందరిదీ ఒకేభావం అయితే ఇంతమందెందుకు వ్రాయడం!'

నవ్వే శాస్త్రిగార్ని ఆయన లౌక్యాన్ని చూస్తే అందరికీ ఆనందం పెల్లుబికింది.

'ఇందాక చలంగారి విషయంలో చెయ్యెత్తి నమస్కరించిన శోభాదేవిలానే ఎవరు ఎవరి విషయంలో ఆసక్తి చూపిస్తున్నారో! అందరినీ ప్రచురించడం మంచిదే. ఏపనికైనా మంచీచెడూ రెండూ వుంటాయి. శాస్త్రిగారూ పరోక్షంగా అనుమతించారు.' 'శివం కూడా నవ్వుకుంటూ నడిచాడు వాళ్ళలో కలిసి. అందరికీ తమ అభిప్రాయాలమీద విశ్వాసం పెంపొందాలన్న సందేశం దొరికింది కానీ శాస్త్రిగారి మాటల్లో, చిరునవ్వులోనే విడిపోయారు. ●



1. పోలియో 2. ముఖము మెడ, నడుము కాళ్లుచేతులు, శరీరంలో ఒక పక్షము, లేక పూర్తి శరీరమునకు. 3. కండరముల బలహీనత. 4. మానసిక మాంద్యము 5. చెవి, కన్ను, మాటలలో దోషము. 6. నొప్పులు (నడుము నొప్పి, కీళ్ళ నొప్పి, తుంటినొప్పి)

పై వ్యాధులకు గురియైన రోగులు ఈ క్రింది మకాములలో ఆయా తేదీలలో ఆర్యావర్త పోలియో ఆశ్రమం, న్యూఢిల్లీ చీఫ్ ఫిజీషియన్, మరియు ఎం.ఏ & భిషగాచార్య ధన్వంతరి, ఢిల్లీ & మహారాష్ట్ర యందు పార్ట్—I లో రిజిష్టర్డ్ వారితో సంప్రదించవచ్చును.

నాగపూరు 11—8—72 ఉ. 8 నుండి 12 & మ. 2 నుండి 3 వరకు. సెంట్రల్ హొటల్, గాంధిబాగ్. ఫోన్: 40073 * సికింద్రాబాద్: 12—8—72 ఉ. 9 నుండి మ. 2 వరకు. తాజ్ మహల్ హొటల్, 88—సరోజినీదేవి రోడ్. ఫోన్: 701005. * విజయవాడ: 13—8—72 ఉ. 8 నుండి మ. 12& మ. 2 నుండి 3 వరకు. మాడరన్ కేఫ్, గవర్నర్‌పేట ఫోన్: 4532. * రాజమండ్రి : 14—8—72 ఉ. 8నుండి మ. 12& మ. 2 నుండి 3 వరకు. శాంతి నివాస్, మెయిన్ రోడ్. ఫోన్: 267. * ఒంగోలు : 15—8—72 ఉ 8 నుండి 12 & మ. 1నుండి 2 వరకు. హొటల్ అభిలాష్, జి. టి. రోడ్. ఫోన్: 171. * మద్రాసు : 16—8—72 ఉ. 8 నుండి మ. 12 & మ. 2 నుండి 4 వరకు. ఉడ్‌లాండ్స్ హొటల్, 1/23, ఎడ్వర్డ్ ఎలియట్స్ రోడ్, మైలాపూర్. ఫోన్: 83111. * బెంగుళూరు : 26—8—72 ఉ. 9నుండి మ. 12 & మ. 1నుండి 3 వరకు. మద్రాస్ ఉడ్‌లాండ్స్ హొటల్, 5, సంపంగి టాంకు రోడ్. ఫోన్: 74111. * బొంబాయి : 31—8—72 & 1—9—72 ఉ. 8 నుండి మ. 12 & మ. 2 నుండి 4 వరకు. రూం నెం. 1, 1వ అంతస్తు, బిల్డింగ్ నెం. 3, నవ్‌జీవన్ కాలనీ, లామింగ్టన్ రోడ్. * కలకత్తా: 5—10—72 ఉ. 8 నుండి మ. 12 & మ. 1 నుండి 3 వరకు, బ్రాడ్వే హొటల్, పి—34, మిషన్‌రో, ఫోన్ : 234219.

సంప్రదింపు రుసుము : రు. 32/— చికిత్స చార్జీలు అదనము.

ARYAVARTA POLIO ASHRAM
ARYAVARTA BHAWAN
79-E, Kirti Nagar, New Delhi—15.
Phone: 584344, 585635. 624924. Grams: "Poliocure"
Branches. 95, Yashwant Palce, Chanakya Puri,
New Delhi—21. Phone 624924.
Bombay : Room No. 1, 1st Floor, 3, Navjivan Colony,
Lamington Road, Bombay-8

కవిరాజ ఓంప్రకాశ్, ఎం.ఏ., భిషగాచార్య ధన్వంతరి, వారి పవిత్ర ప్రచురణయైన "Poliomyelitis and Ayurveda" అను గ్రంథం ఇంగ్లీషు ప్రతి వెల రు. 8—50 హిందీ ప్రతి రు. 8/—. Polio and Myopathy Re. 1/-, Health Rs. 2·50

గమనిక :— సంప్రదింపులు హిందీ లేక ఇంగ్లీషు.